క్లుప్తంగా

కరాటే క్రీడా పరికరాల పంపిణీ


క్రీడాకారులకు సామగ్రి అందిస్తున్న చైర్మన్ నారాయణరావు

నర్సీపట్నం: స్థానిక స్కేటింగ్ రింగులో ఆర్పీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడకలను ఘనంగా నిర్వహించారు. అకాడమీ చైర్మన్ వెలగా నారాయణ రావు క్రీడాకారుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కరాటే నేర్చుకుంటున్న చిన్నారులకు అవసరమైన క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేశారు. కోచ్ కిశోర్, రావణాపల్లి రిజర్వాయర్ మాజీ చైర్మన్ లాలం అప్పారావు పాల్గొన్నారు.

బీజేపీ సీనియర్ నేత చలపతిరావు మృతికి సంతాపం

మాడుగుల రూరల్: బీజేపీ అగ్రనేత, మాజీ ఎమ్మెల్సీ పి.వి.చలపతిరావు మృతికి ఆ పార్టీ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. జన సంఘ్ పార్టీ కాలం నుంచి ఆ తర్వాత బీజేపీలో కొనసాగుతూ సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడు చలపతిరావు అని పార్టీ నాయకుడు పుట్టా గంగయ్య తెలిపారు. చలపతిరావు మృతి పట్ల నాయకులు దంగేటి సూర్యారావు, వడ్డాది వరలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మండల సుబ్బలక్ష్మి, పుట్టా రాంబాబు, జి. జగన్నాథరావు, పుట్టా నానాజీ, సాలాపు వీరునాయుడు, తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

పూత దశలో మామిడి


మామిడి పూత

మాడుగుల: మండలంలో మామిడి పూత ఆశాజనకంగా ఉంది. మండలంలో 800 ఎకరాల్లో మామిడి తోటలున్నాయి. ప్రస్తుతం పూత బాగుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అనాథ వృద్ధులకు దుస్తుల పంపిణీ


దుస్తుల పంపిణీలో వృద్ధులతో చారిటబుల్ సభ్యులు

నర్సీపట్నం: అనాథ వృద్ధుల ఆకలి తీరుస్తున్న బలిఘట్టంకు చెందిన సాంస్కృతి చారిటబుల్ సేవా సంఘం మరో అడుగు ముందుకు వేసింది. సేవాభావం కలిగిన కొంత మంది యువకులు చారిటబుల్ సేవా సంఘంగా ఏర్పడి నిరాశ్రయులైన వృద్ధులకు అండగా నిలిచారు. కొన్ని నెలలగా వృద్ధులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. సంక్రాంతి పండగలో భాగంగా నెలగంట పెట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం వారికి దుస్తులు పంపిణీ చేశారు.

గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలి

దేవరాపల్లి: గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి. రమణ కోరారు. ఆదివారం దేవరాపల్లిలో ఆయన మాట్లాడుతూ గ్రామసభలకు 29 శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా తగు సమాచారంతో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యక్ష ప్రజా స్వామ్యానికి నిలువెత్తు నిదర్శనమైన గ్రామ సభలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందన్నారు.

భక్తిశ్రద్ధలతో వల్లభనారాయణ స్వామికి పూజలు

రాంబిల్లి: దిమిలి వల్లభనారాయణస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత వల్లభనారాయణస్వామి వారిని నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించి అర్చకులు రామచంద్రాచార్యులు ప్రత్యేక పూజ లు చేశారు. భక్తులకుతీర్థప్రసాదాలుఅందజేశారు.

పింఛన్‌దారుల్లో నూతనోత్సాహం


చోడవరంలో పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్, సచివాలయ కన్వీనర్లు

- కొత్త సంవత్సరం కానుకగా రూ.250 పింఛన్ పెంపు
- ఈ మొత్తంతో కలిపి రూ.2,750 పంపిణీ
- వేకువజామునే వలంటీర్లతో బట్వాడా

చోడవరం నియోజకవర్గంలో 49 వేల మందికి రూ. 13.40 కోట్ల పంపిణీ

చోడవరం: పింఛన్‌దారుల్లో ఆనందం వెల్లువిరిసింది. కొత్త సంవత్సరం కానుకగా ఈ నెల నుంచి ఒక్కో లబ్ధిదారునికి రూ. 250 అదనంగా పెంచి మొత్తం రూ. 2750 చొప్పున పింఛన్ పంపిణీ చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రూ.2 వేలు పింఛన్‌ను దశలవారీగా పెంచుకుంటూ పోతామని ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ. 2,250కి, రూ. 2,500కి పెంచారు. తాజాగా మూడో విడతలో మరో రూ. 250పెంచి ఆదివారం వేకువజాము నుంచే గ్రామ వలంటీర్లతో పంపిణీ చేశారు. చోడవరం నియోజకవర్గంలో రూ.13 కోట్ల 40 లక్షల 92 వేల 750 సొమ్మును 48,761 మంది లబ్ధిదారులకు బట్వాడా చేయడం ప్రారంభించారు. చోడవరం మండలంలో 13,647మంది, బుచ్చెయ్యపేటలో 12,413మంది, రావికమతంలో 13,760 మంది, రోలుగుంటలో 8,941 మందికి పెంచిన పింఛన్ మంజూరైంది. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను పెంచడంపై ముఖ్యమంత్రికి అంతా కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు సచివాలయ కన్వీనర్లు కూడా పింఛన్ల పంపిణీలో భాగస్వాములయ్యారు.

సచివాలయ కన్వీనర్ల ఆరా

రావికమతం: ఆదర్శ సంక్షేమ పాలన దేశంలో ఎక్కడా లేదని ఎంపీపీ పైల రాజు, జెడ్పీటీసీ తలారి రమణమ్మ తెలిపారు. రూ.2,750 చొప్పున పింఛన్లను గ్రామాల్లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్లు ప్రభుత్వ పని తీరు బాగుందా? ఎవ్వరైనా లంచాల డుగుతున్నారా? వలంటీర్ ఎలా పనిచేస్తున్నారంటూ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.


రావికమతం: మత్స్యవానిపాలెంలో నూతన పింఛన్ ఇస్తున్న ఎంపీపీ రాజు

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

దేవరాపల్లి: ఇచ్చిన మాట ప్రకారం దశలవారీగా పింఛన్ల నగదు పెంచుతున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి స్థానిక సచివాలయం–2లో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పెంచిన సొమ్ముతో కలిపి నూతనంగా మంజూరైన పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, వైస్ ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలంనాయుడు, గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాడి జగన్, వైఎస్సార్‌సీపీ మండల మహిళా అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, వేచలపు అప్పలనాయుడు, దీవి శంకర్, గాలి సూర్యలక్ష్మి, బంధం అప్పలరాజు, ఎడ్ల బంగారయ్య, కొల్లి ఈశ్వరరావు పేరునాయుడు, రమాదేవి, మురళీ, జ్వాల పాల్గొన్నారు.

- సర్పంచ్ రొంగలి నీలిమ ఆధ్వర్యంలో కొత్తపెంటలో సీఎం జగన్ చిత్రపటం వద్ద లబ్ధిదారులు కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ రొంగలి శంకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రెడ్డి అప్పారావు, ఉప సర్పంచ్ కొత్తలి అప్పలనర్స, చిరికి శంకరరావు పాల్గొన్నారు.

కొత్తగా 103 మందికి..

మాడుగుల/ మాడుగుల రూరల్: గ్రామాల్లో అవ్వాతాతల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ నెల నుంచి రూ.250 పెంపుతో వృద్ధులు, వితంతువులు, తదితరులకు రూ 2,750 వంతున, దివ్యాంగులకు రూ.3 వేల చొప్పున పంపిణీ చేశారు. తొలి రోజు 95 శాతం మేర పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు. మండలంలో కొత్తగా 103 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని ఎంపీపీ వేమవరపు రామధర్మజ పంపిణీ చేశారు. ఎంపీడీవో మీనాకుమారి, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పాలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, షేక్ ఉన్నీషా, వార్డు మెంబర్లు జవ్వాది వరహాలు, వేమన గణేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు పెరుమళ్ల వెంకటరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కొట్యాడ భాస్కరరావు, శీలామంతులు వాసు పాల్గొన్నారు.


రావికమతం: పింఛన్ల పంపిణీ తీరుపై అడిగి తెలుసుకుంటున్న సచివాలయ కన్వీనర్లు

- జమ్మాదేవిపేట సచివాలయ పరిధిలో 17 మందికి కొత్త పింఛన్లను వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ పంపిణీ చేశారు. జేడీపేట, గాదిరాయి సర్పంచ్‌లు కొసిరెడ్డి కృష్ణమూర్తి, పెంటకోట జగన్నాథరావు, పంచాయతీ కార్యదర్శి వెచ్చా రమేష్ పాల్గొన్నారు.
- కె.జె.పురం సచివాలయాలు –1, 2 పరిధిలో 16 మందికి సర్పంచ్ జామి రమణబాబు పింఛన్లు పంపిణీ చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల రాము, మాజీ సర్పంచ్ పెంటకోట అప్పారావు, పంచాయతీ కార్యదర్శి పెంకి శివ పాల్గొన్నారు. ఎం. కోడూరులో సర్పంచ్ సంజీవిరావు నూతన పింఛన్లు పంపిణీ చేశారు.

127 మందికి కొత్త పింఛన్ల పంపిణీ

కె.కోటపాడు: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ లబ్ధి కలిగిస్తున్నట్లు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొత్తగా 127 మందికి మంజూరైన పింఛన్లను వారు పంపిణీ చేశారు. ఎంపీడీవో శచీదేవి, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీలు ఏటుకూరి రాజేష్, చీపురుపల్లి అచ్చిబాబు, నెక్కల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మాకవరపాలెం: ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి, తామరం సర్పంచ్ గొంతిన చెల్లారత్నం అన్నారు. ఈ నెల నుంచి పింఛను నగదు రూ.250 పెంచడంతో తామరం సచివాలయం వద్ద సీఎం చిత్రపటానికి పింఛనుదారులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దేవరాపల్లిలో వృద్ధులతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ రాజేశ్వరి

కొత్తగా 319 మందికి

బుచ్చెయ్యపేట: ప్రభుత్వం పెంచిన పింఛన్ నగదుతో పింఛన్‌దారులు సంతోషంగా ఉన్నారని ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు తెలిపారు. ఆదివారం అన్ని గ్రామాల్లోనూ సర్పంచ్‌ల సమక్షంలో వీటిని పంపిణీ చేశారు. మండలంలో 9,079 పాత పింఛన్లుండగా, కొత్తగా 319 మందికి పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీపీ తెలిపారు.

పింఛన్‌దారుల ప్రత్యేక పూజలు

చీడికాడ: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈ నెల నుంచి రూ.250 పెంచి రూ.2,750 పింఛన్ ఇవ్వడంతో ఆదివారం ఉదయం జేబీపురం రామాలయం వద్దకు 350 మంది పింఛనుదారులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముందుగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జైజగన్, జై బూడి అంటూ నినాదాలు చేశారు. సర్పంచ్ గొల్లవిల్లి చిన్నమ్మలు, వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతికొండబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు పార్టీ నేతలు ధర్మిశెట్టి అప్పలనాయుడు, తదతరులు పాల్గొన్నారు.


కె.జె.పురం సచివాలయంలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ తదితర్లు

చీడికాడ: జగనన్న నిరుపేదల పాలిట కల్పతరువని ఎంపీపీ కురచా జయమ్మ తెలిపారు. ఆదివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా మంజూరైన 57 మందికి పింఛన్లు ఆమె పంపిణీ చేశారు. జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, ఎంపీడీవో జయప్రకాష్, వైస్ ఎంపీపీలు ధర్మిశెట్టి స్వాతి,


మాట్లాడుతున్న ఎంపీపీ జయమ్మ తదితరులు


రోలుగుంట: లబ్ధిదారులకు పింఛన్‌లు అందిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ

కిముడు చిన్నమ్మలు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు పాల్గొన్నారు.

రోలుగుంట: కొవ్వూరులో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ గ్రామంలో 420 మందికిగాను తొలిరోజు 390 మందికి 12 మంది వలంటీర్ల ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పింఛన్ల విషయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాటకు కట్టుబడి పెంచడం హర్షణీయమన్నారు. కొత్త పింఛన్లను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పంపిణీ చేస్తారన్నారు.


మాడుగుల: కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్


కె.కోటపాడులో కొత్తగా పింఛన్లు అందిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్, జెడ్పీటీసీ అనురాధ


బుచ్చెయ్యపేట: లోపూడిలో పింఛన్ అందిస్తున్న నాయకులు


మాకవరపాలెం: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్


చీడికాడ: రామాలయం ఎదుట సీఎం చిత్రపటం వద్ద జై జగన్ అంటూ పింఛనుదారుల నినాదాలు

ముక్కోటి ఏకాదశికి సర్వం సిద్ధం

- వడ్డాది వెంకన్న, చోడవరం విష్ణుమూర్తి, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

చోడవరం: వైష్ణవాలయాలన్నీ ఇప్పటికే ధనుర్మాసం పూజలతో సందడిగా ఉండగా, సోమవారం వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినానికి సర్వం సిద్ధమయ్యాయి. ఆలయాలకు రంగులు వేసి ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా తయారు చేసి మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు. 800 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన అతి ప్రాచీన వైష్ణవాలయాలు చోడవరం పరిసరాల్లో ఉన్నాయి. చోడవరం కేశవస్వామి, వడ్డాది వేంకటేశ్వరస్వామి, చోడవరం, గోవాడ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. విష్ణుమూర్తి ఆలయంలో శ్రీదేవి,భూదేవి సమేతుడైన శ్రీమన్నారాయణ స్వామి, వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు, తిరు వీధు రథాలు, పల్లకీలు సిద్ధం చేశారు. చోడవరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారు 4గంటల నుంచి ఆరాధన పూజలు ప్రారంభిస్తారు. 4.30 గంటలకు స్వామివారి ఆలయంలోకి ఉత్తర ద్వార దర్శనాన్ని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రారంభిస్తారని ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు పప్పల జయదేవ్ చెప్పారు. సాయంత్రం 4 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీనివాసుని రథయాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభిస్తామన్నారు. కోలాట నృత్యాల మధ్య తిరువీథోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. 5 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వాద్య బృందం అన్నమాచార్య కీర్తనలు, సంపూర్ణ భగవద్గీత ఆలాపన, అఖండ కర్పూర హారతి ఇస్తారు. గోవాడ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఆలయ కమిటీ తెలిపింది.


చోడవరం: ముస్తాబైన వేంకటేశ్వరస్వామి


మాడుగుల రూరల్: కల్యాణ వేంకటేశ్వరస్వామి

మాడుగుల రూరల్: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సోమవారం కె.జె.పురం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాపేట రామకొండలరావు ఆదివారం తెలిపారు.

విద్యార్థులకు మార్గదర్శకం కావాలి

మాకవరపాలెం: ఉపాధ్యాయులంతా విద్యార్థులకు మార్గదర్శకం కావాలని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏపీటీఎఫ్ 2023 క్యాలెండర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులంతా ప్రత్యేక కృషి చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే వారిని ప్రభుత్వ పాఠశాలలపైపు మళ్లించేలా పని చేయాలన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల నేతలు చక్రవర్తి, సత్యారావు, వరహాలదొర, ఆదినారాయణ, శేషగిరిరావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.


ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సత్యనారాయణ

తాగునీటి సమస్యపరిష్కరించాలని మంత్రికి వినతి

అచ్యుతాపురం(అనకాపల్లి): రాష్ట్రంలో పెద్ద మత్స్యకార గ్రామాల్లో ఒకటైన పూడిమడకలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను పూడిమడకకు చెందిన ఎంపీటీసీలు వాసుపల్లి శ్రీనివాసరావు, పోలవరపు పారునాయుడు, మేరుగు అప్పలనాయుడు కోరారు. ఈ మేరకు వారు శనివారం మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సానుకూలంగా స్పందించారు.

అంబరాన్ని తాకిన సంబరాలు

- వాడవాడలా నూతన సంవత్సరం వేడుకలు
- కొత్త వెలుగులు నింపాలి
- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆకాంక్ష


ఎమ్మెల్యే గణేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, పార్టీ నాయకులు

చోడవరం: నూతన సంవత్సర వేడుకలు వాడవాడలా అంబరాన్నంటాయి. ఒకరికొకరు ఆప్యాయత పలకరింపులు, శుభాకాంక్షలు చెప్పుకుంటూ చిన్నాపెద్దా తేడా లేకుండా సందడి చేశారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి కొత్త సంవత్సరాన్ని సాదరంగా స్వాగతిస్తూ కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచుకుని, బాణసంచాలు కాల్చి ఆనందంగా గడిపారు. నూతన సంవత్సరంలో అంతా ఆనందంగా సోదరి భావంతో కలిసి ఉండాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆకాంక్షించారు. ఎంపీపీ గాడి కాసు, జెడ్పీటీసీ మారిశెట్టి విజయ శ్రీకాంత్‌లకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఎండీ సన్యాసినాయుడుకు కార్మికులు, శుభాకాంక్షలు తెలిపారు.

నర్సీపట్నం: ప్రజలు కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన న్యూయర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్లు తమరాన అప్పలనాయుడు, గొలుసు నర్సింహమూర్తి, కమిషనర్ కనకారావు, కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, సాగి న లక్ష్మణమూర్తి, గజ్జలపు మణికుమారి, రుత్తల సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, వైస్ చైర్మన్ మళ్ల గణేష్, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు కర్రి శ్రీనివాసరావు, షేక్ ఉన్నీషాబేగం, అర్జున్‌వెంకట్రావు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, కౌన్సిలర్లు, పార్టీ మహిళా విభాగం పట్టణాధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ ఉన్నారు.


డీసీసీబీ చైర్‌పర్సన్ అనిత, సన్యాసిపాత్రుడు దంపతులను సన్మానిస్తున్న వాక్సర్ క్లబ్ సభ్యులు


నాతవరం: ఎంపీపీ, వైస్ ఎంపీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, నాయకులు

డీసీసీబీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు...

డీసీసీబీ చైర్‌పర్సన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు దంపతులకు సీఈవో వర్మ, జీఎం, మేనేజర్లు, డీసీసీబీ డైరెక్టర్లు, పీఏసీఎస్ అధ్యక్షులు, వాకర్స్ క్లబ్ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


ఎంపీపీ రామధర్మజకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు


రోలుగుంటలో మ్యూజిక్ చైర్ ఆడుతున్న మహిళలు

మాడుగుల/మాడుగుల రూరల్: స్థానిక ఎంపీపీ వేమవరపు రామధర్మజకు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, ఎం. కోటపాడు ఉప సర్పంచ్ శానాపతి గంగాధర్ పాల్గొన్నారు.

కె.కోటపాడు: స్థానిక పార్టీ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధలకు పలువురు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలను తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీలు రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాగ విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాకవరపాలెం: నూతన సవత్సర వేడుకలు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. అవంతి కళాశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా కేరింతలు కొట్టారు.

రావికమతం: జెడ్పీటీసీ తలారి రమణమ్మ ఆదిమూర్తి, ఎంపీపీ పైల రాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు, డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, మండల ఆగ్రో అడ్వైజరీ కమిటీ చైర్మన్ కంచిపాటి జగన్నాథరావులకు పలువురు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.


చోడవరం ఎంపీపీ గాడి కాసుకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీటీసీలు, సర్పంచ్‌లు

నాతవరం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సాగిన కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ మైనం నాగగోపిలను ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, ఏవో పార్థసారథి, జేఈ వెంకటేశ్వరమ్మ పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

బుచ్చెయ్యపేట: ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, పార్టీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీలు దొండా లలితానారాయణమూర్తి, గొంపా చిన బాబులకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

దేవరాపల్లి: ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, భాస్కరరావు దంపతులకు అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావులకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.


జెడ్పీటీసీ రమణమ్మకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సర్పంచ్‌లు


బుచ్చెయ్యపేట: ఎంపీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు

రోలుగుంట: స్థానిక దనిమిరెడ్డి వీధిలో మ్యూజికల్ చైర్, అంత్యాక్షరీ, బంతాట, తదితర ఆటలతో స్థానికులు సందడి చేశారు.